నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
బుధవారం | జనవరి 03. 2024 | www.navatelangana.com

దరఖాస్తులు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ-దేవరకొండ

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంలో అర్హులైన పేద వారందరూ దరఖాస్తులు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం పరిశీలన చేస్తూ దరఖాస్తు దారులతో, అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కమిషనర్ వెంకటయ్య సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, వైస్ చైర్మన్ రహత్ అలీ, సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, పొన్నబోయిన సైదులు, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో నోమల శిరీషకు సిల్వర్ మెడల్



నవతెలంగాణ -ఆలేరుటౌన్

2023 డిసెంబర్ నెలలో 29,30 తేదీల్లో కరీంనగర్ లో జరిగిన 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 17, 48 కిలోల విభాగంలో ఆలేరు మండలం కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని నోముల శిరీష సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు బైర గాని లావణ్య ని ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి పద్మ కుమారి , సంధ్య భుషపాక రాములు, విజయ్ కుమార్ ,కొడపాక సత్యనారాయణ, కొరుటూరు సత్యనారాయణ , ఎస్ఎంసి చైర్మన్, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు

- కలెక్టర్ హనుమంతు కె. జెండగే

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండాగే సూచించారు. మంగళవారం మండలంలోని మర్రి బావి తండాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజా పాలన దరఖాస్తు లను పరిశీలన చేసినారు. ఏ పథకాల కు దరఖాస్తు పెడుతున్నారని ప్రజలని అడిగి తెలుసు కున్నారు. దరఖాస్తుదారుల అర్జీలకు సంబంధించిన నమోదు రిజిస్టర్లు పరిశీలించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూడాలని అక్కడున్న అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల నమోదు పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆవుల రాములు, తహసీల్దార్ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి,ఎంపీవో నరసింహారావు,పంచాయతీ కార్యదర్శి సునీత, సర్పంచ్ తులసి పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి
- నార్కట్ పల్లి బస్ డిపో పునరుద్ధరణ
- అమ్మనబోలు మండల ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. అభయ హస్తం పథకం ద్వారా ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసేందుకు ప్రజా పాలన గ్రామసభల ద్వారా లబ్ధిదారుల నుంచి దరఖాస్తు స్వీకరించేందుకు మండల పరిధిలోని నార్కట్ పల్లి, చౌడంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన 48 గంటల్లో రెండు పథకాలను అమలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దీ అన్నారు. మిగతా పథకాలను అమలు చేసేందుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పథకాల అమలు కోసం ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వడం గానీ, దళారులను ఆశ్రయించడం కానీ చేయొద్దని భరోసా ఇచ్చారు.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి

స్టార్ క్యాంపినర్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుల మానస పుత్రిక లక్ష ఎకరాలకు సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. నార్కట్ పల్లి బస్ డిపో పునరుద్ధరణ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విధ్వంసం అయినా ఆర్టీసీ నార్కట్ పల్లి బస్ డిపో ను పునరుద్ధరించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రకటించారు.

అమ్మనబోలు మండల ఏర్పాటుకు కృషి

మండలం లోని నార్కట్ పల్లి నుంచి అమ్మనబోలు వరకు ఫోర్ లైన్ వే రోడ్డు ఏర్పాటు కు రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి సిఫార్సులు చేసినట్లు పేర్కొన్నారు .,అమ్మనబోలు మండల కేంద్రం ఏర్పాటు అవుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, ఎంపీడీవో గుండ్లా గొని యాదగిరి గౌడ్, తహసిల్దార్ పద్మ, పంచాయతీ రాజ్ ఏ ఈ పాల మోహన్, ట్రాన్స్కో ఏ ఈ కి చంద్రశేఖర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్,మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సర్పంచులు దూదిమెట్ల స్రవంతి దుబ్బ మధు, ,,ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊషయ్య గౌడ్. వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు నాయ కులు సత్తయ్య, అలుగు బే ల్లి వివేకానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పెద్దవెంకన్న మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు'



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామనికిచెందిన సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి పెద్ద వెంకన్న మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతదేహంపై పార్టీ మండలనాయకులు ఎర్రజెండా కప్పినివాళు లర్పించారు.అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, కార్యదర్శి మాలోతు బాలునాయక్,శాఘంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వెంకన్న మరణం సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు.ఈక్రమంలో సయ్యద్ రన్‌మియా, లింగయ్య,పాడిచేటి రాము,తదితరులు పాల్గొన్నారు.

మారుమూల మండలాన్ని ముందుంచుతా

- విజయోత్సవ సభలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




నవతెలంగాణ -రాజపేట

ఆలేరు నియోజకవర్గంలో మారుమూల మండలమైన రాజాపేట ను అభివృద్ధి లో ముందు వరుసలో నుంచి అభివృద్ధి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విజయోత్సవ అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు. మొదలుగా మండలంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి విజయోత్సవ ర్యాలీని డబ్బు చప్పులతో, బోనాలతో వైభవంగా పాము కుంట రోడ్డులోని ఎస్ కె కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేదార్ గౌడ్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, తన గెలుపునకు సహకరించిన ప్రతి కార్యకర్తను, ప్రతి అభిమాని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని కోరారు. మండలంలోని నరసాపురం గ్రామస్తులు గొర్రె పిల్లను బహుకరించి గొంగడితో సన్మానించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీర్ల ఐలయ్యను శాలువా, బోకేలతో ,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే రేణుకపెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మూడావత్ రంజీ నాయక్, సిలువేరు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ పులి సత్యనారాయణ, ఎంపీటీసీ బోద్దుల మౌనిక నగేష్, రాపోలు రేణుక రామిరెడ్డి,సర్పంచులు శ్రవణ్ కుమార్ ,ఈశ్వరమ్మ శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్, ఎస్సీ సెల్ కార్యదర్శి భూపతి యాదగిరి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ రాపోలులక్ష్మారెడ్డి, , అంకతి బాలయ్య, గౌటి లక్ష్మణ్, బల్ల యాదేశ్, జి కంటి వీరయ్య,గౌర బక్కయ్య, సీతాల వీరయ్య, రంగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఖిల్లాపై... ఆశావహులు

రాష్ట్ర రాజధానికి ఆనుకొని ఉండే పార్లమెంట్ సెగ్మెంట్,ఉత్తర.... దక్షిణ తెలంగాణ ప్రాంతాలు కలిసిన ఏకైక నియోజకవర్గం భువనగిరి.నల్గొండ,వరంగల్,రంగారెడ్డి మూడు ఉమ్మడి జిల్లాలలో విస్తరించి ఉన్న ఈ లోక్ సభ సీటు అన్ని పార్టీలకు ఎంతో ప్రత్యేకం.ఈ సీటును కైవసం చేసుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సర్వశక్తుల, తమ అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి..అయితే టికెట్ ఆశిస్తున్న వాళ్ల లిస్ట్ ఒక్కో పార్టీలో బాగానే ఉంటుందనడంలో సందేహం లేదు...... పలువురు యువ నేతలతో పాటు,బీసీ నేతలు కూడా ఈ సీటుపై కన్నేశారు,ఎవరికి వారు అధిష్టానం వద్ద గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇంతకీ ఈ స్థానంలో ఏ పార్టీ ఎవరికి టికెట్ ఇవ్వబోతుంది,ఏయే సమీకరణాలు పరిగణలోకి తీసుకోబోతున్నారు అనేది వేచి చూడాల్సిందే.

- భువనగిరి టికెట్ కోసం పెరుగుతున్న పోటీ
- తెరపైకి యువ నేతలు
- గెలుపు ధీమాలో ఎవరికి వారే
- లెక్కలేసుకుంటున్న ప్రధాన పార్టీలు



నవతెలంగాణ -తుంగతుర్తి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి జెట్ స్పీడుతో దూసుకెళు తుంది.బీఆర్ఎస్ పార్టీ కూడా ఓటమికి గల కారణాలను విశ్లేషించుకొని పార్లమెంటు ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తుంది.కేంద్రంలో మరోసారి అధికారం సాధించాలంటే ఎంపీ సీట్లే ప్రత్యేకం కావున బీజేపీ కూడా గట్టి ప్రయత్నం చేస్తుంది.త్వరలో రాబోయే పార్లమెంటు ఎన్నికలపైనే ప్రధాన పార్టీలు అన్ని దృష్టి సారించాయి.రాష్ట్ర రాజధాని హైదరాబాదును అనుకుని ఉన్న భువనగిరి పార్లమెంటు స్థానంపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెంచాయి.దీంతో భువనగిరి పార్లమెంటు టికెట్ కోసం ప్రధాన పార్టీలో చాలామంది ఆశావాహులు పోటీ పడుతున్నారు.భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ మినహా, అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది.ఈ నేపథ్యంలో ఇక్కడ ఎంపీ స్థానం తమ ఖాతాలోనే పడుతుందని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంటే,ఎలాగైనా గెలవాలని పట్టుదలతో బీఆర్ఎస్, బీజేపీ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి.

ప్రధాన పార్టీలో భువనగిరి టికెట్ కోసం యువ నేతలు పోటీ పడుతున్నారు.భువనగిరి ఎంపీ టికెట్ రేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరుడు,తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని శాలిగౌరారం మండలం నివాసి టీపీసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని తానై మందుల సామేల్ గెలుపు కోసం పనిచేశారు.తాను ఎంపీగా పోటీ చేస్తానన్న విషయాన్ని కూడా ముందుగానే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారట. నియోజకవర్గంలో అప్పుడే ప్రచారం మొదలుపెట్టి ఆపదలో ఉన్న ప్రతీ కార్యకర్తకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నారు.మరోవైపు పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అనుచరుడు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు.ఇక బీసీ సామాజిక వర్గం నుండి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అనుచరుడు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ని కూడా భువనగిరి లోక్ సభ స్థానం నుండి పోటీకి దింపుతారని ప్రచారం కూడా కొనసాగుతుంది.

ఇక బీఆర్ఎస్ పార్టీ నుండి భువనగిరి ఎంపీ స్థానాన్ని గత రెండు పర్యాయాలు బీసీలకే కేటాయించారు.ఈసారి కూడా అదే ఫార్ములా అమలు చేయబోతున్నట్లు ప్రచారం.అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఈ స్థానం నుండి పోటీ చేయాలని భావిస్తున్నారు.ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలనుకుంటే ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీచైర్మెన్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత భర్త మహేందర్ రెడ్డి తో పాటు, జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రధానంగా పోటీలో ఉండనున్నట్లు సీనియర్లు చెబుతున్నారు.భువనగిరి మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కి పార్లమెంటు పరిధిలో బంద్ వర్గంతో పాటు, ఆర్థికంగా బలమైన నేతగా ఉండడం టిక్కెట్ అతనిదే అనే ప్రచారం సాగుతుంది.మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనగామ మినహా ఆరింటిలో ఓడిపోవడం ఎవరైతే పార్టీకి కలిసి వస్తుంది అనే ఆలోచనలో ఉంది బీఆర్ఎస్ అధిష్టానం.

ఇక బీజేపీ నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పోటీకి ఆసక్తి చూపుతున్నారు.2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి భువనగిరి ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ కు పార్లమెంట్ పరిధిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకు ఎక్కువగా ఉండటంతో బూర నర్సయ్య గౌడ్ ను బరిలోకి దించాలని బిజెపి భావిస్తుందట.గతంలో ఎంపీగా చేసిన సమయంలో గల పరిచయాలు కలిసి వచ్చే అంశంగా భావిస్తుందట. బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు కూడా భువనగిరి పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్నారట.

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో భువనగిరి నుండి బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా గెలుపొందారు.ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా గెలిచారు.అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో 2009లో రాజగోపాల్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు.మరి ఈసారి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాన పార్టీలు వేస్తున్న వ్యూహాలు ఏమాత్రం ఫలిస్తా యో భువనగిరి జిల్లా ఎవరి స్వాధీనం కానుందో... వేచి చూడాల్సిందే.



తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాదఉత్తంకుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.ఉద్యమకాల సమస్యలపై హుజూర్‌నగర్ ప్రాంతం నుండి మొదటిసారిగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం మంచి పరిణామమన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, నాయకులు చిలకరాజు అజయ్‌కుమార్,దొడ్డ నర్సింహారావు, ముసుగుల చంద్రారెడ్డి, ఎడ్ల విజయ్, వల్లపుదాసురాజు,షేక్‌లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడిన మృతుల గుర్తింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత నెల 31న మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడిన మృతులను గుర్తించినట్లు జేఆర్పీ ఎస్ఐ సాలకమ్మ, రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డిలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతదేహాల ఫోటోలను ఏపీలోని అన్ని రైల్వేస్టేషన్లలో ఆచూకి కోసం పంపగా ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారిగా గుర్తించడం జరిగిందన్నారు. మృతుడు సత్తివాడ గోవిందరావు(23) శ్రీకాకుళం జిల్లా పోలంకి మండలం మబగం గ్రామానికి చెందిన వాడు కాగా హార్వెస్టర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. మృతురాలు పోతల ఆదిలక్ష్మీ(36) పోలంకి మండలం తలసముద్రం గ్రామానికి చెందిన వారు. ఆమె భర్త ముకుందరావు స్థానికంగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుండగా వీరికి ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. అయితే వీరు గత నెల 29న ఉదయం తమ ఊరి నుంచి బయలుదేరి వచ్చారని, 31న ఉదయం మిర్యాలగూడ, కొండ్రపోల్ రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే సిబ్బంది గుర్తించారు. అదే రోజున పోలీసులు కేసు నమోదు చేసుకోని మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. మంగళవారం మృతుల కుటుంబసభ్యులు వచ్చి మార్చురీలో ఉన్న మృతదేహాలను గుర్తించగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారు కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ సాలకమ్మ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో సంగిశెట్టి నరసయ్య మంగళవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పసల విజయ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. రూ. 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్కి సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి,చంద్ర శేఖర్, రాములు. రమాదేవి,కిరణ్, నరేందర్, దేవదాస్. తదితరులు పాల్గొన్నారు

పారదర్శకంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అమలు చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలోఆయనమాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో ఏ ఒక్క పేదవారికి ఇంటి స్థలం కానీ ఇండ్లు గాని ఇవ్వలేదని అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అర్హులైన ఇండ్లు లేని పేదవారికి ఇంటి స్థలము, ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పిడి, డిఆర్ డిఏ నాగిరెడ్డి, ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, డి ఎల్ పి ఓ యాదగిరి, ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, స్థానిక సర్పంచ్ మల్లగారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకుడు పొట్టోల శ్యామ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు బెండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల కమలాదేవి 24 వర్ధంతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



తెలంగాణ సాయుధ పోరాట యోధురాల ఆరుట్ల కమలాదేవి 24వ వర్ధంతిని మంగళవారం మండలంలోనికొలనుపాకాలనుపాక గ్రామంలో, ఆలేరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో , స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీజిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణలో పల్లెల్లో ప్రతి గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి పోరాటం లేని గ్రామాలు లేవని కొనియడారు. ఆనాడు సమ సమాజ మార్పు కోసం, సోషలిస్టు కోసం పోరాటం కొనసాగించి ప్రభుత్వాల విధానాలను ఎండగట్టి ఆలేరు నియోజకవర్గానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రతిపక్షాల నాయకులుగా నిలిచి ప్రజలకు పరిపాల అందించిన తొలి మహిళ ఆరుట్ల కమలాదేవని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్న నేపథ్యంలో ఆరుట్ల దంపతుల చరిత్రను పార్టీ పుస్తకాలలో పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ఆలేరు సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాజయ్య, సిహెచ్ కనకయ్య ,ఆరుట్ల సుశీల దేవి ,ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, పోతు బాలయ్య ,పున్నబోయిన రవి, గొట్టిపాముల రాజు ,సిహెచ్ పరశురాములు ,సామి కిష్టయ్య, మాటూరి జానమ్మ,మహేందర్, సామి, మాధవరెడ్డి ,లింగం, రాజపేట మండల కార్యదర్శి సరళ, ప్రశాంత్, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఐలయ్య

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువా కప్పి మేమెంటో అందజేశారు.నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ గా మార్చడం ప్రజా వాణి ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలనే నిర్ణయం బాగుందని చెప్పారు.పాలనను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నరానే భావన ప్రజల్లో ఉందన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
బుధవారం | జనవరి 03. 2023 | www.navatelangana.com

ప్రజాపాలన నాల్గో రోజు 70953 దరఖాస్తుల స్వీకరణ

• కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని ప్రజా పాలన కార్యక్రమంలో నాలుగవ రోజు ప్రజల నుండి 70953 దరఖాస్తులు స్వీకరించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం నాలుగవ రోజు జిల్లాలోని 73 గ్రామ పంచాయతీలలో 58679 దరఖాస్తులు అలాగే 19 మున్సిపాలిటీ వార్డులలో 12274 ప్రజల నుండి మొత్తం 70953 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. జిల్లాలో అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు తప్పక ఉండాలని , కౌంటర్ల వద్ద పారదర్శకతతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి రశీదులు తప్పక అందించాలని తెలిపారు. ప్రజలకు అభయ హస్తం దరఖాస్తు పూరింపులో హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. అదేవిధంగా నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని నిర్దేశించిన విధంగా ప్రజాపాలన జనవరి 6 వరకు నిర్వహిస్తానిని తెలిపారు. నిర్దేశించిన విధంగా సిబ్బంది క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన పటేల్‌రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం హైదరాబాద్ గల జూబ్లీహిల్స్‌లోని నివాసంలో రేవంత్‌ను రమేశ్‌రెడ్డి కలిసి ఆయనకు బొకే అందజేశారు.చిన్నప్పటి నుండి క్లాస్‌మెంట్స్‌గా ఇరువురు కలిసి తిరిగిన జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.తన స్నేహితుడు ముఖ్యమంత్రి కావడం గర్వకారణంగా ఉందని రమేశ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డి సహకారంతో జిల్లాలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.



రాజకీయాలకతీతంగా ప్రజాపాలన సంక్షేమపథకాలు

నవతెలంగాణ-చివ్వెంల

కుల,మత రాజకీయాలకు అతీతంగా అందరికీ ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజాపాలన గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు.మంగళవారం తహసీల్దార్ టీం సభ్యులు తిరుమలగిరి, గుంజలూరు,ఎంపీడీఓ టీం సభ్యులు ఐలాపురం, గాయంవారిగూడెం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

గాయంవారి గూడెం ప్రజాపాలన గ్రామసభలో మాజీ మంత్రి,కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రేషన్‌కార్డ్ లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రజాపాలన కార్యక్రమం జనవరి 6వ తారీకు వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌రంగారావు, ఎంపీడీవో లక్ష్మి, డీఈ శ్రీనివాస్, సర్పంచులు బోడపట్ల సునీత శ్రీను, కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, సైదులు,సుంకర లక్ష్మమ్మ,ఎంపీటీసీ బుచ్చమ్మ,మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, వెటర్నరీ



పాలకవీడులో..

డాక్టర్ సంతోష్,ఎంపీఓ గోపి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, పంచాయతీరాజ్ ఏఈ లింగానాయక్, ఏఈ మల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరన్ననాయక్, చింతమల్ల రమేష్, కలకొట్ల సంజీవ, కృష్ణయ్య, బిచ్చు నాయక్, సైదులు, ఉపసర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వార్డు మెంబర్లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు అపూర్వ స్పందన

పాలకవీడు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి పాలకీడు మండలంలో అపూర్వ స్పందన లభిస్తుంది. గ్రామాల్లో ప్రజలు బారులు తీరి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు అందజేస్తున్నారు. సోమవారం మండలంలోని పాలకవీడు, గుడుగుంట్లపాలెం, జాన్‌పహాడ్, నాగిరెడ్డిగూడెం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యులయ్యారు. ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్,



తుంగతుర్తిలో..

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జాన్‌పహాడ్ సర్పంచ్ కూరపాటి వెంకటేశ్వర్లు, మోతీలాల్‌నాయక్, ఎంపీటీసీ విజయవెంకట్, మీసాల ఉపేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహారావు, నాగయ్య పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన

తుంగతుర్తి:ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై సమస్యలను పరిష్కరించుకోవాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 6 గ్యారంటీ పథకాల అమలు కోసమే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలోని ప్రజలు జీరాక్స్ సెంటర్ల చుట్టూ,మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.ఈ పథకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అమలులో దళారులు,పైరవీలకు తావులేకుండా లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమన్న, ప్రత్యేకాధికారి ప్రమీల, పంచాయతీ కార్యదర్శి నజీర్ పాల్గొన్నారు.

ప్రజా పాలనలో దరఖాస్తులపై సందేహాల నివృత్తి

హుజూర్‌నగర్ : ప్రజా పాలనలో సమర్పిస్తున్న దరఖాస్తులపై దరఖాస్తుదారులకు వస్తున్న సందేహాలను పట్టణంలోని 19 వార్డ్ శ్రీనగర్ కాలనీలో మైనారిటీ నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు ఎస్‌కే సైదా,గౌడ సొసైటీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లపుదాస్ కృష్ణ, అధికారులు సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద ఉన్న రెండువేల ఇళ్లను పేదలకు వచ్చేలాగా తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.ఔటర్‌రింగ్ రోడ్డు పూర్తి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేస్తామన్నారు.19 వ వార్డులో రోడ్డు, డ్రయినేజీల నిర్మాణానికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తామన్నారు.

పెన్‌పహాడ్ : ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని పెన్‌పహాడ్ సర్పంచ్ తూముల శ్వేత సురేష్‌రావు అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళవారం మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 6 వరకు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తారని అన్నారు. అదే విధంగా దరఖాస్తులను నింపలేని నిరక్షరాస్యుల కోసం హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రత్యేక అధికారి రమేష్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, ఏవో కృష్ణ సందీప్, ఎంఈఓ రవి, పంచాయతీ కార్యదర్శి శివనాయక్ పాల్గొన్నారు.

హెల్ప్ డెస్క్‌ను కచ్చితంగా ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే

కోదాడరూరల్ :ప్రజాపాలన కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర మాట్లాడుతూ అప్లికేషన్లు ఆధార్‌కార్డు చూపిస్తే ఉచితంగా అందిస్తున్నారన్నారు.హెల్ప్‌డెస్క్‌లో సమాచారం కావాలన్నా అప్లికేషన్ కూడా నింపుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ జానీ, కౌన్సిలర్లు మదార్, సామినేని ప్రమీల రమేష్, కందుల కోటేశ్వరరావు, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీటీసీ శంకర్ శెట్టి కోటేశ్వరరావు అన్నారు.మండలంలోని కూచిపూడి, కూచిపూడ తండా గ్రామాలలోనిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి దయానందమణి, వ్యవసాయ ఏడీ వాసు, ఎంపీడీఓ విజయశ్రీ, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, వైస్‌ఎంపీపీ రాణి బ్రహ్మయ్య అర్‌ఐ నగేష్, సర్పంచులు సురేష్, సైదా, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, ప్రభాకర్, రవి, సతీష్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

సూర్యాపేట:కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.స్థానిక 39 వ వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ప్రసాద్, టీపీసీసీ సీనియర్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు అంజద్‌అలీ,వార్డు ఇన్‌చార్జి గడ్డం వెంకన్న,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలు తల్లిదండ్రులను పోషించాలి'

నవతెలంగాణ-మునగాల

కనిపెంచిన తల్లితండ్రులను పోషించే బాధ్యత పిల్లలు తప్పక పాటించాలని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కృష్ణానగర్‌లో సీనియర్ సిటిజన్ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నవారిని పోషించడంలో పిల్లలు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్దులకు ఆలనాపాలన లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. తల్లిదండ్రులను వేధించడం నేరమని సూచించారు. తల్లిదండ్రులను ప్రేమించి వారిని గౌరవించాలని కోరారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షఉపాధ్యక్షులుగా కొరివి రవి,నూకబత్తిని చెన్నకేశవరావు, కార్యదర్శి గుండ్లపెల్లివెంకట్‌రెడ్డి,జాయింట్ కార్యదర్శి సూరగాని వెంకట్రాములు,కోశాధికారి మాతంగి గుర్వయ్య,మరో ఐదుగుర్ని కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరాల రుక్మారావు,లచ్చుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



బ్లాస్టింగ్‌తో పాటు క్రషర్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండలకేంద్రంలో గల పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న కేఎస్‌ఆర్ స్టోన్‌క్రషర్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అఖిలపక్ష నాయకులు, బాధిత రైతులు సూర్యాపేటలో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగానికి నష్టం కలిగించే విధంగా ఆత్మకూరుఎస్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన క్రషర్‌ప్లాంట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల కొప్పులవేణారెడ్డి, ఆత్మకూరుఎస్ గ్రామ సర్పంచ్ తంగేళ్ల వీరారెడ్డి, అఖిలపక్ష నాయకులు కాకి కృపా కర్‌రెడ్డి, తంగెళ్ల పెద్దవీరారెడ్డి, తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, కొణతం ప్రతాప్‌రెడ్డి,బీరవెల్లి వెంకట్‌రెడ్డి, సీపీఎంల్ న్యూడెమోక్రసీ పోరెండ్ల దశరథ, గుణగంటి శ్రీను, గఫార్,బీజేపీ చందా కృష్ణమూర్తి, గుండ్లకృష్ణ, పందిరి రాంగోపాల్‌రెడ్డి, బాధిత రైతులు పందిరి మాధవరెడ్డి,గిలకత్తుల ఎల్లయ్య, విసవరం రాంరెడ్డి, విసవరం వెంకట్‌నర్సింహరెడ్డి,పందిరి కృష్ణారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

'పేదల పాలిట వరం అభయహస్తం'

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి పేదల పాలిట వరం అభయ హస్తం పథకం అని కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు.నేరేడుచర్ల పురపాలక పరిధిలోని 10 వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లుతో కలిసి అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరించి మాట్లాడారు. అర్హులైన పేద వర్గాలందరూ తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని, వంద రోజులలో అన్ని గ్యారెంటీలు అమలుచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు నూకలసందీప్‌రెడ్డి, కౌన్సిలర్ రణపంగనాగయ్య ,పీఏసీఎస్ సభ్యులు తాళ్ల రామకృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

7న యూటీఎఫ్ జిల్లా విస్తృత సమావేశం

• సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 7న తిరుమలగిరిలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ కోరారు.మంగళవారం సాయంత్రం నేరేడుచర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ 2024 గోడ క్యాలెండర్,టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరిలో జనవరి 7న జరిగే యూటీఎఫ్ విస్తృతస్థాయి సమావేశాన్ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓట్ కమిటీ మెంబర్ బి. సైదానాయక్, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణయ్య, ఎం.మాధవి, నాదెండ్ల నర్సింహారావు, బియ్యాల వెంకటనర్సయ్య, కె.వెంకటేశ్వర్లు, వి.రమేష్, అన్నపూర్ణ,వై.నర్సాకుమారి, ఎండి రషీద్, ఎం. కృష్ణప్రసాద్, కే శ్రీనివాస్ పాల్గొన్నారు.



జిల్లా జడ్జిని కలిసిన తుంగతుర్తి బార్ అసోసియేషన్‌సభ్యులు



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా జడ్జి రాజగోపాల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారస్వామి సెక్రటరీ తాళ్లపల్లి సత్యనారాయణ న్యాయవాది జిలకర చంద్రమౌళి తదితరులు కోర్టు ఆవరణలోని జిల్లా జడ్జి కార్యాలయంలో జడ్జి కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెరుకుపల్లి కిరణ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన చెరుకుపల్లి కిరణ్ స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వేరోస్ ఫౌండర్ చైర్మెన్ ఆర్ఆస్.ప్రవీణ్‌కుమార్ హైదరాబాదులోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించినట్టు తెలిపారు.కాపుగల్లు గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన కిరణ్ ఆంధ్రా యూనివర్సిటీ నుండి ఎమ్మెస్సీ బీఈడీ పూర్తిచేసి కిరణ్ గతంలో ఉద్యమంలో కీలకంగా వ్యవహరించడంతో అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్పీ దుగ్గల్ నుండి ప్రశంసను పొందారన్నారు.2014 నుండి స్వేరోస్ నెట్‌వర్క్ అంచెలంచెలుగా ఎదుగుతూ స్వేరోస్ అనుబంధ సంఘాలలో నిజాయితీగా పని చేయడంతో ఇప్పుడు రాష్ట్ర నెట్‌వర్క్‌లో కీలక బాధ్యతలు అప్పగించారన్నారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమించిన ప్రవీణ్ కుమార్‌కు, సహకరించిన ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ ప్రవీణ్‌కుమార్, కన్వీనర్ బల్గూరి దుర్గయ్య,కోఆర్డినేటర్ శ్రీకాంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుక

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ పెండేం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన్ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహబూబ్ జానీ, వార్డు కౌన్సిలర్లు సామినేని ప్రమీల రమేష్, మదర్, స్వామి నాయక్, సుశీల రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు పాల్గొన్నారు.

రాష్ట్ర సేవ పతకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్ర సేవా పతకానికిహెడ్‌కానిస్టేబుల్ యాదగిరి ఎంపికయ్యారు. హైదరాబాదులో జనవరి 26న జరగనున్న గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఈపతకాన్ని ఆయనకు బహూకరిం చనున్నట్టు మంగళవారం విలేకరులకు తెలిపారు. కాగా యాదగిరి 2022 నుంచి ఆయన పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



కొనసాగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ పనులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రేమ్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ పనులను నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్, మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రేమనగర్‌లో పార్టీ నూతన దిమ్మెతో పాటు పార్టీ కార్యాలయాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి రాములు కీసర నాగరాజు కనకరత్నం చల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం,09 వార్డు,10 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ నాగయ్య, సాయిరాం,లలిత,సుగుణ,మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి,వార్డు అధికారులు,ఆర్.పిలు,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఏడుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన నేరేడుచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై పి.పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో, నేరేడుచర్ల పట్టణంలో రామాపురంరోడ్ లో ఐనవరపు లక్ష్మి భర్త ప్రసాదరావు తన ఇంటిలో పేకాట నిర్వహిస్తుండగా సూర్యాపేట సీసీఎస్ పోలీసు వారు, నేరేడుచర్ల పోలీసు వారితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు అట్టి ఇంటిపై దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 7గురు వ్యక్తులను(రామినేని శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీను, పోలకల వెంకటేశ్వర్లు, సంద్యాల సైదులు, గుత్తికొండ హరినారాయణరెడ్డి, వాడత్య లాలూ, కొండ నాగయ్యలను) అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7 సెల్‌ఫోన్లు, 3 బైకులు, రూ.19,100 స్వాధీనం చేసుకొని వారిపై నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్‌యూటీఎఫ్24 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల

టీఎస్‌యూటీఎఫ్ చివ్వెంల మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుడకుడలో కుడకుడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమణ, టీఎస్‌యూటీఎఫ్ చివ్వెంల మండలశాఖ అధ్యక్షులు దురుసోజు శ్రీనివాసాచారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుందని,కొత్త ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహిస్తామనడం హర్షణీయమని తెలిపారు.టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా విస్తృత కమిటీ సమావేశం ఈనెల 7న తిరుమలగిరి మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సమావేశాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకర్,వరలక్ష్మి,కవిత,మెరీల,రజిత,అనురాధ,ఉప్పలమ్మ, వెంకటనర్సమ్మ, ప్రమీల, విజయలక్ష్మి, అన్నమ్మ,కోటయ్య,రంగారావు,ప్రతాప్‌కుమార్,ఉప్పలాచారి,వెంకన్న, శ్రీధర్,బొల్లెద్దు వెంకన్న,సతీష్ పాల్గొన్నారు.



బావిలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-చిలుకూరు

బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన కట్టెబోయిన గోపి(30) తండ్రి సైదులు, తల్లి వెంకటరమణలకు చెందిన ఒక్కడే కుమారుడు.వ్యవసాయ పొలం దగ్గర ఉన్న బావిలోకి దిగి మోటార్‌ను తాడుతో కడుతుండగా బావిలో పడి అలానే చనిపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని బావిలో నుంచి తీశారు.పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సాలార్జంగ్‌పేటలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు సాలార్జంగ్‌పేటలో వార్డ్ కౌన్సిలర్ మదార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సామినేని ప్రమీల రమేష్, స్వామినాయక్, పెండెం వెంకటేశ్వర్లు, కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నాయకులు పాల్గొన్నారు.



శివగంగ ఎత్తిపోతల పరిశీలన

నవతెలంగాణ-చింతలపాలెం

శివగంగ ఎత్తిపోతలను డీఈ స్వామి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ చిన్నలైనుకు సంబంధించిన గోన పగలడం, పెద్ద లైను ఎయిర్‌ఫ్లేట్ బాలు పగలడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన లీకేజీలు మొత్తం కూడా దగ్గరుండి ఉన్నతాధి కారులు ఎస్‌ఈ శ్రీనివాస్, సంబందిత అధికారులు పరిశీలించారన్నారు.ఆ సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, కొప్పుల రవీందర్‌రెడ్డి, కర్నాటి విజయలక్ష్మి, గజ్జల విజయసింహారెడ్డి, పల్లా శ్రీను, పులి గోపి, నరసింహారావు, అబ్దుల్, నరేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో సుమారు 20 మంది రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌లో ఆయన ఉన్నతస్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆయన తరపున ప్రతి జన్మదిన వేడుకలకు పేదలకు ఆర్థికంగా సాయం అందిస్తున్నట్టు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్న రాజా, జవహర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఖాజాబాయ్ 34 వర్థంతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని 26వ వార్డులో ఖాజాబాయ్ 34వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ నాయకులు ఖాజాబాయ్ ఫొటోకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఖాజాబాయ్ కబడ్డీ క్రీడను ప్రోత్సహించి అనేక మంది యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులు మహబూబ్‌జాని,ఖాజా, వెంకటేశ్వర్లు, బషీర్, కాంపాటి శ్రీను, ముస్తఫా, బాజాన్, బాగ్దాద్, షఫీ, కంచుకొండలు, ముస్తఫా, బసవయ్య, ఫిరోజ్,రఫీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలందిస్తాం'

నవతెలంగాణ-కోదాడరూరల్

అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేస్తామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్‌పర్సన్, నడిగూడెం జెడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు అన్నారు. మంగళవారం నడిగూడెం మండలపరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల ధరకాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ధరఖాస్తు ఫారాలు గ్రామాలలో కొంతమంది తెలియక కొనుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని దయచేసి ఎవరు కొనుక్కోవద్దని ప్రభుత్వ అధికారులు మీ దగ్గరకు వచ్చి ఉచితంగా అందజేస్తారని తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు గ్రామసభలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి సతీష్‌కుమార్, సర్పంచులు గడ్డం నాగలక్ష్మి మల్లేష్, స్వరూప, ఉపసర్పంచ్ సుజాత శ్రీనివాస్, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్,తహసీల్దార్ హేమా మాలిని, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఇమామ్, ఆర్ఐ గోపాలకృష్ణ,ఏఓరాజగోపాల్ పాల్గొన్నారు.



ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ప్రజలందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు మాట్లాడారు. ఏవేని సందేహాలు ఉన్నా ప్రత్యేక కౌంటర్లలోని వార్డు అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి అమర్నాథ్ , మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి , వార్డు సభ్యులు జిట్టా వేణుగోపాల్ రెడ్డి , గుండెగల్ల అంజమ్మ ఎల్లయ్య , నజీమ నస్రీన్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అఖిలపక్ష నాయకులతో కలిసి 2024 సంవత్సర నవ తెలంగాణ నూతన క్యాలెండర్ ను స్థానిక ఎస్ ఐ డి నాగరాజు మంగళవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ రిపోర్టర్ చెరుకు మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సభ



నవతెలంగాణ-బీబీనగర్

నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో పొరపాటు రాష్ట్ర వ్యాప్తంగా విజయడంక మోగించడంతో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ని భువనగిరి నియోజకవర్గం ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించడంతో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు విజేయోత్సవ సభను మండల కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించారు. సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో చేరుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించినారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేసి స్థానిక పోచంపల్లి కుడల నుండి పి ఆర్ జి గార్డెన్ వరకు ర్యాలీగా వెళ్లారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన గెలుపు కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలు ఎంత కృషి చేశారని ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ, తాను గెలుపు కోసం మండలంలోని వివిధ గ్రామాల చెందిన యువత యాదాద్రి ఆలయం వరకు, శబరిమల అయ్యప్ప వరకు వివిధ రకాలుగా ఆయా దేవస్థానం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పాత్ర వహించి ప్రజా పోరాటాలు నిర్వహించామని ఆ పోరాటాలకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎంతో సహకరించారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు , గోలి నరేందర్ రెడ్డి టంటం భార్గవ్, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, సందిగారి బసవయ్య, సీనియర్ నాయకులు బండారు ఆగమయ్యగౌడ్, దండం ప్రభాకర్ గండు బసవయ్య, వీరు నాయక్, రాజేందర్ నాయక్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బెండ ప్రవీణ్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ- ఆత్మకూర్(ఎం)

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అభయాస్తం గ్యారెంటీల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత రవాణాను అమలు చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే గ్యారెంటీలను అమలు చేయడం కోసమే ప్రజల వద్దకు ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకువచ్చిదరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం1050 నూతన బస్సులను ప్రవేశపెట్టిందని, యాదగిరిగుట్ట డిపోకు సుమారు 20 నూతన ఆర్టీసీ బస్సులు రానున్నట్లు ఆయన చెప్పారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి మండల ప్రత్యేక అధికారి రాజారామ్ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జడ్పిటిసి కే నరేందర్ గుప్తా పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి సర్పంచ్ జన్నాయి కోడి నగేష్ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్ ఇంచార్జ్ తహశీల్దార్ ప్రతాప్ సింహ రెడ్డి ఎంపీ ఓ పద్మావతిఆర్ ఐ యాదగిరి పంచాయతీ కార్యదర్శి ఆనంద్ అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బిసు చందర్ గౌడ్, రాచమల్ల సత్తయ్య, పోతగాని మల్లేశం పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరూ భాగస్వాములు కావాలి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరూ భాగస్వామ్యులు కావాలని, జిల్లా ప్రగతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. మంగళవారం జిల్లా స్థానిక సంస్థల ఆదపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెకరు ఎ.భాస్కరరావు, జిల్లా అధికారులు, జిల్లా గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా కలెక్టరును వారి ఛాంబర్లో కలిసి పూలమొక్కలు, బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కేక్ కట్ చేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పల్లిరవి కుమార్

కలెక్టర్ హనుమంతు కె జెండగే ను మంగళవారంపీసీసీ డెలిగేట్ తాంగ్గెళ్ల పల్లి రవి కుమార్ గ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో బట్టు రాంచందయ్యా. రైతు నాయకులు అవుశెట్టి పాండు, నాన్నం కృష్ణ గౌడ్, హరినాథ్ పాల్గున్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల బాల బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో డాక్టర్ జయంతి కుమార్ మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా దివీస్ సిఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పిల్లల భవిష్యత్తు మాపై వేసుకొని దత్తత గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు పాదరక్షలు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

నవ తెలంగాణ-రాజాపేట

నవ తెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం రాజాపేటలోని ఎస్‌కేకన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పత్రికలు ప్రజాస్వామ్యంలో తమదైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం తన వంతు సహాయ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉప్పల రమేష్, బిరు బాలకిషన్,చీర మహిపాల్, చిన్నం బాల్రాజ్, భూపతి శ్రీను, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కల నెరవేరబోతుంది: ఎంపీపీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి తాసిల్దార్ హరికృష్ణ వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అర్హత గల వారందరూ కూడా 5 గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేసినారు.వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య ఈ ప్రభుత్వం యొక్క 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,పాలవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

టీఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను మంగళవారం మండలకేంద్రంలో స్థానిక మండల పరిషత్ అధికారి చంద్రమౌళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ,విద్యారంగ సమస్యలను పరిష్కరించుటలో యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల సీనియర్ నాయకులు సోమేశ్వర్ , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రహిమున్నిస, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యాయులు శివాజీ , భరణి కుమార్, రాములు, భూపతి వెంకన్న, రామ లింగయ్య, దామోదర్, నరేందర్, వీరేశం, ఉష ,శర్వాణి, శ్రీనివాస్, కళ్యాణి,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల జేఏసీ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి జిల్లా 108 ఉద్యోగుల జేఏసీ కమిటీ తెలంగాణ 108 ఉద్యోగుల స్టేట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా తొంట భాస్కర్, అధ్యక్షులుగా అంగడి మహేష్, ఉపాధ్యక్షులు బత్తిని రవికుమార్, ప్రధాన కార్యదర్శి ,సేవర్తి విశ్వం, కోశాధికారిగా సుంద భాస్కర్ , సహాయ కార్యదర్శిలుగా యాదన్న శంకర్, విష్ణు మోహన్ రెడ్డి, అమరవారపు సైదయ్య, బీరకాయల మహేష్, లాలినేని సోమేశ్వర్, పోత గాని శాంతి కుమార్, పాల రాకేష్, ఆళ్లకుంట రాకేష్, ఉప్పాల నరేష్ వర్మ, కొమ్ము యాదగిరిలను ఎన్నుకున్నారు. .

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు మంగళవారం, పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన ముప్పిడి నరేష్ మృతి చెందగా, కల్లే వెంకటెష్ తండ్రి మృతిచెందాగా, గుండ్ల పల్లి భూపాల్ మృతిచెందగా, కోటగిరి బలరాములు గుండెపోటు తో మృతిచెందాగా, కేతవతు కిషన్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాలపల్లి బస్టాండ్ వద్ద బస్సు ఆపాలని వినతి

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని ముస్తాలపల్లి బస్టాండు దగ్గర బస్సులు ఆపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కి సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం ముస్తాల పెల్లి బస్టాప్ దగ్గర బస్సులు ఆపకపోవడం వల్ల ప్రజలు విద్యార్థులు ప్రయాణికులకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ప్రజలను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల బస్సులు పతి బస్టాప్ దగ్గర ఆపాలని కోరారు .ఈ కార్యక్రమంలో ముస్తాల పెల్లి సిపిఎం శాఖ కార్యదర్శి కళ్యాణ్ లక్ష్మీ నరసయ్య, జోసఫ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలేదు

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు, ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామంలో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజలు అవస్థలు పడ్డారని గ్రహించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 6 గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో పాల్గొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇంతకుముందే పెన్షన్, రైతుబంధు వస్తున్న వారు తిరిగి దరఖాస్తులో పొందుపరచాల్సిన అవసరం లేదన్నారు. ఇతర గ్యారంటీల కు అర్హత ఉన్నవారు తప్పకుండా దరఖాస్తులు పొందుపరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గ్రామ సర్పంచ్ నీల జయలక్ష్మి దయాకర్, ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, బడుగు రమేష్, ఎండి రెహాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల నరసింహ, నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్త నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, కట్టు యాదయ్య గుండాల నరసింహ, పున్న రమేష్, అయ్యాడపు నర్సిరెడ్డి, గాదే శోభారాణి, గుండాల సతీష్, గుండాల రమేష్, కృష్ణ, కడమంచి స్వామి, సాల్వేరు లింగం, కొమ్ము శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టేకుల సోమారం గ్రామ నివాసి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ వారి తల్లిదండ్రులు రేకల లక్ష్మమ్మ రామయ్యల జ్ఞాపకార్థం విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ చేగూరి బిక్షపతి, దాత రేఖల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ప్రభుత్వం, వివిధ దాతల ద్వారా వస్తున్న అవకాశాలను వినియోగించుకొని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యలో రాణించాలని కోరారు. మార్చి నెలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మండలంలో టేకుల సోమవారం స్కూలును మొదటి స్థానంలో నిలపాలని కోరారు. అదేవిధంగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులు, దండెం నర్సిరెడ్డి, చేగురి నగేష్, నరహరి, చేగురి వంశీ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ వద్దిరాజును కలిసిన పరమేశ్వర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రామచంద్రని ఆలేరు మాజీ జెడ్పీటీసి, బొట్ల పరమేశ్వర్ హైదరాబాద్లో మంగళవారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.పులబోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో బీఆర్ఎస్ అభ్యర్థులు పరాజయానికి గల కారణాల గురించి చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ గురించి అధిష్టానానికి పలు సూచనలు చేస్తామన్నారు.

ఐలూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. సేవ్ డెమోక్రసీ సేవ్ కాన్స్టిట్యూషన్ అనే నినాదంతో ఉన్న నూతన సంవత్సర క్యాలెండర్‌ను రామన్నపేట సీనియర్ న్యాయవాదులు పి.అశోక్ కుమార్, ఉయ్యాల హనుమంతు అవిష్కరించారాన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో చిక్కుకున్నాయని వాటిని కావాల్సిన బాధ్యత మేధావులు, డాక్టర్లు, లాయర్లు ప్రజల అందరి పైన ఉన్నదని, రాజ్యాంగం నిర్దేశించిన పీఠికను ఆదేశి సూత్రాలు అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, దినేష్, రమేష్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసీ డివిజన్ ఉపాధ్యక్షునిగా నక్క రమేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఐఎన్‌టీయుసీ చౌటుప్పల్ డివిజన్ ఉపాధ్యక్షునిగా సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన నక్క రమేశ్‌ను నియామకం చేస్తూ మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశంగౌడ్ నియామక ఉత్తర్వు పత్రాన్ని రమేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశంగౌడ్ మాట్లాడుతూ దేశంలో ఐఎన్‌టీయుసీ అత్యధిక కార్మిక సభ్యత్వాలు కలిగి ఉందన్నారు. ఐఎన్‌టీయుసీ కార్మికసంఘం కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. తన నియమకానికి సహకరించిన ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎర్రగాని నాగన్నగౌడ్, రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞనాయక్‌లకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఎస్సీ, ఎస్టీలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకుగాను ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఎస్సీ,ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం పుస్తకం యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ప్రతిష్టాత్మకమైన ఈచట్టాన్ని దుర్వినియోగం కాకుండా గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తెలుగులో ఈపుస్తకం తీసుకువచ్చినందుకు సంస్థ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆక్షన్ ఎయిడ్ హ్యూమాన్ రైట్స్ డిఫెండర్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ పాల్గొన్నారు.

విలువలకు ప్రతిరూపం కామ్రేడ్ ఏబి బర్ధన్

సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



నవతెలంగాణ-భువనగిరి

విలువులకు ప్రతిరూపం కామ్రేడ్ ఏబి.బర్ధన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ.బి బర్ధన్7వ వర్ధంతిని జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబి.బర్ధన్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మరిపెల్లి రాములు, మరిపెల్లి రాజమణి, కల్వల ఎల్లమ్మ సిరిపురం లక్ష్మీ, నరసమ్మ, దడిపై ఎల్లమ్మ, గంధ మల్ల పెద్ద లక్ష్మి, సిరిపురం ఎల్లయ్య, కూనపురం యాదగిరి సిరిపురం , తాటికాయల మైసయ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల కార్యక్రమం రెండు రోజుల వీరామం తర్వాత మంగళవారం సర్పంచ్ గుర్రం కొండయ్య ఆధ్వర్యంలో ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం కొండయ్య మాట్లాడుతూ గ్రామంలో నిజమైన లబ్దిదారులు ఐదు గ్యారెంటీ పథకాలకు అభయహస్తం కింద దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈనెల ఆరో తేదీ వరకు అభయ హస్తం పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మవెంకటేశం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాణాల రాంరెడ్డి గ్రామ కార్యదర్శి రామకృష్ణ ఏ ఈ ఓ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం జనవరి 03, 2024 www.navatelangana.com

ఐలూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ బార్ అసోసియేషన్‌లో మంగళవారం ఆలిండియా లాయర్స్ యూనియన్ 2024 పాకెట్ క్యాలెండరును జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లాలయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్ న్యాయ వాదులకు, కోర్టు సిబ్బందికి కక్షి దారులకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది వెంకటేశ్వర్లు, పిపి జవహర్‌లాల్, న్యాయవాదులు మోహన్, పి బ్రహ్మ చారీ, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ కుమార్, ప్రసన్న కుమార్, శేఖర్, నాగిరెడ్డి, లెనిన్ బాబు, వంశీ కృష్ణ, కిషోర్ కుమార్, కామేష్, శ్రీనివాస్, చంద్ర శేఖర్ రాజు, వెంకట రమణ వెంకటేశ్వర్లు, లింగ స్వామి, రామ్ ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం చిట్యాల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పలువురు నేతలు, వ్యాపారవేత్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు తేరటుపల్లి హనుమంతు, వేలుపల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ లు గుండెబోయిన సైదులు, పోలగోని స్వామి, చెరువుగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ బూరుగు కృష్ణ, రమణారెడ్డి, భిక్షం తదితరులు గుత్తా ను కలిసిన వారిలో ఉన్నారు.

ప్రతి పేదవాని నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు గాను ప్రతి పేదవాని దగ్గర నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేము పాలకులం కాదు సేవకులమని భావన ప్రజల్లో కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందినప్పుడే మా ఆశయం నెరవేరుతుందన్నారు. అందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జనవరి 6వరకు కొనసాగుతున్నందున ఎవరూ అధైర్యపడకుండా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారాలు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నందున ఎవరూ కూడా ఎక్కడా కొనాల్సిన పనిలేదన్నారు. ఎవరైనా దరఖాస్తు ఫారాలు అమ్మినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకండని అన్నారు. గత 10 సవత్సరాలుగా బీఆరెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మరో నెల రోజుల్లోనే కొత్త రేషన్ కార్డుల కోసం అప్లికేషన్స్ అందజేస్తామని అన్నారు. రేషన్‌కార్డు లేని వారు సైతం పథకాలకు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దామరచర్ల:

దామరచర్ల మండలంలోని దిలావర్ పూర్, కెజిఆర్ కాలనీలలో నిర్వహించిన ప్రజాపాలనలో ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.బ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఐదు గ్యారెంటీ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలి అంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారని అన్నారు. అలాంటి ఇబ్బందులు ప్రజలకు ఉండకూడదనే అనే ఉద్దేశంతో ప్రజల వద్దకే పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. అలాగే కొందరు ఈ ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఎవ్వరు కూడా బయట కొని మీ డబ్బుని వృధా చేసుకోవద్దని చెప్పారు. ప్రభుత్వమే ప్రజలందరికీ ఉచితంగా దరఖాస్తు ఫారాలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

వేములపల్లి:

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆమనగల్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిందన్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు, ఇంటి స్థలము లేని నిరుపేదలకు 5 లక్షలరూపాయలు, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల ఉచిత కరెంటు, ప్రభుత్వం ప్రవేశపెట్టినుందన్నారు. కొత్త రేషన్ కార్డ్స్ లేనివారికి కూడా సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అమలు అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ ,ఉప సర్పంచ్ కోల సైదులు, వార్డు మెంబర్లు వల్లంపట్ల వెంకన్న, పెరుమాండ్ల రమేష్, జానీ, కో ఆప్షన్ నెంబర్ పిల్లల సందీప్ నాయుడు, ఆర్ఐ మహేందర్ రెడ్డి, ఎంపీ ఓ సంగీత, ఏ ఈ ఓ నితిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపట్ల అబ్రహం, పెరుమాండ్ల నగేష్, భయ్యా సైదులు, ఎలగపల్లి నరేష్, సతీష్ పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

పెట్రోల్‌బంకుల వద్ద వాహనాల రద్దీ

నవతెలంగాణ-నకిరేకల్

దేశవ్యాప్తంగా ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు చేస్తున్న సమ్మె వల్ల పెట్రోల్, డీజిల్ వినియోగదారుల వాహనాలతో బంకులన్నీ కిటకిటలాడుతున్నాయి. నకిరేకల్ పట్టణంలోని ఏ బంకు వద్ద చూసిన సుమారు 100 నుండి 150 మంది వాహనాలు రద్దీ కొనసాగుతుంది. ఒక్కొక్క వినియోగదారుడు సుమారు గంటన్నరకు పైగా నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది.

వినియోగదారులు ఆందోళన చెందవద్దు: దైదరవీందర్

దేశవ్యాప్తంగా ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు చేస్తున్న సమ్మె మంగళవారం సాయంత్రం విరమణ చేస్తున్నట్లు ప్రకటించారని జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దైదరవీందర్ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. రేపటి వరకు అన్ని బంకులలో పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలన్నారు.



ప్రజాపాలనను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల, వట్టిమర్తి గ్రామంలో మంగళవారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో నా తోటి నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 48 గంటల్లో నే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువను ఏడుగురు రాష్ట్ర మంత్రులతో సమీక్ష చేపట్టాం అని అన్నారు. వట్టిమర్తి గ్రామం నుండి వనిపాకల వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పింఛన్, రైతు బంధు పథకం వస్తున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడం అవసరం లేదన్నారు 7వ తారీఖు ప్రభుత్వం ఏర్పడిన వేంటనే 48 గంటల్లో నే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షలకు పెంపు స్కీమ్ లను అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పోకల దేవదాస్, జడల చిన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి గారు, డిప్యూటీ ఎమ్మార్వో గారు, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి, గోధుమ గడ్డ పద్మ సిలివేరు మౌనిక, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య నాయకులు పోకల దేవదాసు, ఏనుగు అంజిరెడ్డి, జడల చిన్న మల్లయ్య, సాగర్ల గోవర్ధన్ , జిట్టా చంద్రకాంత్ , రేముడాల మధు, బొబ్బలి రాంరెడ్డి, ఏళ్ల మల్లేష్, ముప్ప ముత్తిరెడ్డి, పోషబోయిన నరసింహ, దామనూరు సైదులు, కొసనము అశోక్, బెల్లి యాదయ్య, కొసనపు మహేష్, చోల్లేటి శ్రీకాంత్, ఖమ్మం పార్టీ సైదులు, రేముడాల శ్రీశైలం, మరియు ప్రభుత్వ అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 18, 19వ వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయ హస్తం గ్యార ంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలందరూ ప్రభుత్వ పథకాలకు తమ గ్రామ పంచాయతీలోనే దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారెంటీ ల కింద ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు మట్టి పెళ్లి కవిత వీ, పల్లె విజయ్, దైద స్వప్న రవీందర్, రాచకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీఎస్‌యూటిఎఫ్ కాలమానిని మిర్యాలగూడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్ఎస్ బకల్వాడిలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలుతెలుపుతూ పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, బదిలీలు పదోన్నతుల జీవో 317 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి వేదశ్రీ, కట్ల మధుసూదన్ ఉపాధ్యక్షులు ఎండి సాజిద్ అలీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవరకొండలో..



పెద్దవూరలో..

మర్రిగూడ:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పి.పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఎమ్. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధి డి.సుందరయ్య, ఉపేందర్, టి.మంజుశ్రీ, కె.శ్రీనయ్య వి.సుధారాణి, శ్రీలత, హేమలత, నాగరాజు, శోభారాణి, నారాయణరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర:

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐఎస్‌యుటిఎఫ్ కాలమానిని ఆవిష్కరణ చేశారు.టీఎస్ యుటిఎఫ్ మండల సీనియర్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్‌టిఎఫ్ అధ్యక్షులు సయ్యద్ మియా మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు మరియు బదిలీలకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమావత్ కృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు బ్యూలా, కార్యకర్తలు వజ్రమ్మ, వెంకటరమణ, నరేందర్, రాములు, చంద్రమణి పాల్గొన్నారు.

దేవరకొండ:

టీఎస్ యుటిఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తావూరియా, దేవరకొండ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అంకురిం సతీష్, జి చిన్న ముత్యాలు, కోశాధికారి పాలేశ్వర్, రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నరసింహ, జి. శ్రీరాములు, సంజీవకుమార్, సీనియర్ నాయకులు గంటల వెంకట్, పులిగిల్ల గోవర్ధన్ రావు, పొట్ట రాములు, పూర్యా మోహన్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- యువకుల రక్తదానం, స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్‌లో కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉదయం రోగులకు అల్పాహారం అందించారు. ఆయా వాడల్లో గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ మెరుగు శీను, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు జానపాటి రవి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులుకుక్కల సురేష్, వాడపల్లి మాజీసర్పంచ్ సుబ్బయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, నరేష్, రాము, పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్: మండల యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని మాజీ మంత్రివర్యులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి 44వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు వారికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శివాజీ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, యువజన కాంగ్రెస్ నాయకులు కూటాల శివ, బొమ్ము సాయినాయుడు, బూడిద పాండురంగ, బాణావత్ బాలు నాయక్, వీరా సింగ్, రాజు సూరి, దశరథ్, మాన్సింగ్, తారాసింగ్, రవి, నాగ, సురేష్, రాజా, తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు



ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సేవాభావం అలవర్చుకొని పేదలకు సేవ కార్యక్రమాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ సూచించారు మంగళవారం మండలంలోని చొల్లేడు గ్రామ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియసిన అనంతరం చొల్లేడు గ్రామ వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వృద్దులు మాట్లాడుతూ చలికాలం దృష్టిలో పెట్టుకొని తమకు దుప్పట్లు పంపిణీ చేసిన గోదల శంకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు,నిండు నూరేళ్ళు ఆయు,ఆరోగ్యంతో చల్లగా ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి,వనం బిక్షం,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుముల సత్తయ్య,మాజీ ఉపసర్పంచ్ బొడ్డు శంకరయ్య, వంగూరి కుమార,కదిరే లింగస్వామి,వనం రాంబాబు, కేశబోయిన మల్లేష్, వనం వెంకన్న బొమ్మకంటి లింగస్వామి,నారగొని నాగరాజు,నారగొని సైదులు, వాలే మల్లమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

5వతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 సంవత్సరానికి 5వతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నకిరేకల్ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ వి. అశోక్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వ తేదీ వరకు ఆన్లైన్లో రూ. 100/- చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన జరుగుతుందన్నారు. 21వ శతాబ్దం గురుకులాల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత దుస్తులు, పుస్తకాలు, భోజనం, హాస్టల్ సౌకర్యం కల్పించబడుతుందని అలాగే ఆర్ట్, క్రాఫ్ట్ లలో శిక్షణతో పాటు మానసిక వికాసానికి గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని, క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించి శిక్షణ ఇస్తారు. విద్యార్థుల అభిరుచిని అనుగుణంగా కోడింగ్, మ్యూజిక్‌లలో ప్రత్యేక శిక్షణను, ఇంజనీరింగ్, వైద్య విద్య పరీక్షలకు ప్రత్యేక శిక్షణను సీఓ. ఈ పాఠశాల/కళాశాలలో ఇవ్వడం జరుగుతుంది. సైన్స్ ఫెయిర్, ఇగ్నైట్ యూత్ పార్లమెంట్ వంటి సహ పాఠ్యాంశాలతో పాటు పాఠ్యాంశాలు బోధిస్తూ గురుకుల విద్య విధానం పటిష్టంగా అమలవుతుందని తెలిపారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జనవరి 3వ తేదీన జరగనుంది. ఈ సమావేశానికి ఎంపీపీ కొలను సునీత వెంకటేశం గౌడ్ అధ్యక్షత వహించనున్నారు. ఉదయం 11:00 గంటలకు జరిగే ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలతో పాటూ వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో సకాలములో తప్పక హాజరుకావాలని ఎంపీడీవో లాజర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అభివృద్ధి పనులపై సమీక్ష, వివిధ అంశాలపై చర్చ జరుగుతుందని ఆయన వెల్లడించారు.

దంతవైద్యశాల క్యాలెండల్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ విజయవిహార్‌లో శేఖర్ దంతవైద్యశాల క్యాలెండర్‌ను నందికొండ కౌన్సిలర్లు రమావత్ మంగ్త నాయక్, రమేష్ జి, ఏబిఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్ మంగ్త నాయక్ మాట్లాడుతూ.. హాలియ మరియు మిర్యాలగూడ పట్టణంలో శేఖర్ దంతవైద్యశాల అందుబాటులో ఉందని డాక్టర్ శేఖర్ ప్రతిరోజు అందుబాటులో ఉంటూ ప్రతి పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యసదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున దంత సమస్యలు ఉన్న ప్రతి పేద ప్రజలు వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, పి.హరికృష్ణ, నాయకులు చంద్రయ్య, వీరయ్య, జానకి రెడ్డి, సునంద రెడ్డి, శివ, ముత్తయ్య తేజ తదితరులున్నారు.

గుండెపోటుతో డీపీఎంఓ మృతి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీకి చెందిన డీపీఎంఓ ఎడ్ల సృజయనాథ్(57) సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో మొదటి రోజునే రాత్రి పది గంటల సమయంలో గుండె నొప్పి రావడంతో సాగర్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే సృజననాథ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. హిల్ కాలనీకి చెందిన సృజయ నాద్ నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ గా ఉద్యోగిగా ప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం లెప్రసీ నిర్మూలన విభాగంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గా దేవరకొండలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం నిర్వహించిన సృజయ నాథ్ అంతిమయాత్రలో బంధుమిత్రులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు అండ్ యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జనవరి 14 నుండి 20 వరకు ఎంఎల్ఆర్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా హైదరాబాద్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి-2024కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన నల్లగొండలోని ఎంజీయూ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక జనవరి 4 న నిర్వహించడం జరుగుతుందని ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు యూనివర్సిటీ లో నీ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు జరిగే ఎంపికకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విధిగా హాజరుకావాలని సూచించారు ఈ ఎంపికలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ఇద్దరూ బాలురు ఇద్దరు బాలికలు జాతీయ సమైక్యత శిబిరానికి పంపించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు చదివే కళాశాల ప్రిన్సిపాల్ తో బోనోఫైడ్ సర్టిఫికెట్ తో పాటు స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల అనుమతి పత్రం తోపాటు హాజరు కావలెనని సూచించారు.

శ్మశానవాటికలో ఎంపీఎల్ కంపెనీ డస్ట్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ఎంపీఎల్ కంపెనీ డస్ట్‌ను బొంగొనిచెర్వు స్మశాన వాటికలో పోసేవారు. ప్రస్తుతం జనవరి 19న కంపెనీ హియరింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణ ఉందని పిట్టంపల్లిలోని పలు బావులలో పోస్తున్నారని సీపీఎం నేత, వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ్మా తెలిపారు. వెంటనే కంపెనీపై చర్యలు తీసుకొని గ్రామాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎంపీఎల్ కంపెనీ వల్ల వెలిమినేడుతో పాటు 10 ఊర్లు ఆగమైతున్నాయని, దుమ్ముతో పంట పొలాలు నాశనమయ్యాయని తెలిపారు. బోర్లు వేస్తే నీరు నల్లగా, కెమికల్స్ గా వస్తుందని తెలిపారు. ఇంత జరుగుతున్నా పాలకులకు పట్టకపోవడం దారుణమని ఆమె విమర్శించారు. వెంటనే ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపాలని వారు కోరారు.

రఘువీర్‌కు ఎంఆన్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-హాలియ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండూరు రఘువీర్ రెడ్డికి ఎమ్మెన్నార్ చైర్మన్ మందా నరేందర్ రెడ్డి హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రఘువీర్ మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. దేవేందర్, అస్లాం ఆయన వెంట ఉన్నారు.

పెట్రోల్ బంక్‌లో బారులు దీరిన వాహనాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పైలాన్ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం రాత్రి వాహనాల రద్దీ నెలకొంది. మూడు రోజులపాటు పెట్రోల్ ట్యాంకర్ల డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారని ప్రచారం కావడంతో మంగళవారం పైలాన్ లోని పెట్రోల్ బంకు వద్ద కార్లు, ద్విచక్ర వాహనదారులు పెట్రోల్ కోసం బారులు తీరారు. ఈక్రమంలో పెట్రోల్, డీజిల్ కోసం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వాహనాలు రోడ్లపైకి వచ్చాయి. పెట్రోల్ బంకుల ఎదుట వాహనాలు భారీగా బారులు తీరాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజలు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయక నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మీ సరస్వతి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో నిర్వహించినటువంటి మొదటి వార్షికోత్సవ పూజ వేడుకల్లో పాల్గొన్ని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సిరాజ్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, కైసర్ ఖాన్, గంధం సురేష్, తోటపల్లి వెంకటయ్య, కొట్ల జగదీష్, శ్రీను, ఖదీర్, సేవ ,అర్చకులు గణపతి శర్మ పాల సదాశివశర్మ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, మంగ నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్, నిడిగొండ వాలి ,భీమ గాని నరసయ్య ,బి రమేష్, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



షాదీఖాన నిర్మాణానికి బ్రేక్

- పనులు నిలిపివేయాలని కోర్టు ఉత్తర్వులు
- జగదీశ్‌రెడ్డిని తప్పుదోవ పట్టించిన ఆ ఇద్దరూ
- కలగా మారిన షాదీఖాన

నవతెలంగాణ-సూర్యాపేట

నిరుపేద ముస్లిం కుటుంబాల శుభకార్యాల కోసం దాదాపుగా రెండు కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న షాదీఖాన నిర్మాణంపై హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో పనులు నిలిచిపోయాయి. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు నిర్మణాలు చేపట్టారదని ఉత్తర్వులో పేర్కొంది. దీంతో ముస్లిం కుటుంబాలకు షాదీఖాన అందని ద్రాక్షగా మారింది.గతంలో ధృడంగా కట్టిన షాదీఖానను పడగొట్టి అదేస్థానంలో తిరిగి షాదీఖాన నిర్మిస్తుండగా కోర్టు ఉత్తర్వులతో పనులకు బ్రేక్ పడింది. ఈ క్రమంలో పరిశీలిస్తే... పూర్వ కాలంలో పట్టణ నడిబొడ్డున ఫిల్టర్ బెడ్ ప్రక్కన 243 సర్వే నెంబర్‌లో సయ్యద్ అబ్దుల్ సత్తార్‌కు సుమారు 30 గుంటల భూమి ఉన్నది.అక్కడ తన కుటుంబసభ్యుల అంత్యక్రియల కోసం సమాధులను ఈ స్థలంలోనే ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఆనాడు మతపెద్దల విజ్ఞప్తి మేరకు స్థలంలో కొంతదానంగా



ఇచ్చారు.కాల క్రమంలో ఇక్కడ నమాజుల కోసం ఈద్గాను నిర్మించారు.కొన్నేండ్లపాటు రంజాన్, బక్రీద్ పండుగల సమాజ్‌లు ఇక్కడే జరిగేవి.కాగా జనాభా పెరుగుదలతో నమాజ్‌లకు ఈద్గా సరిపోవడం లేదని ఆనాడు మతపెద్దలు ఆనాటి టీడీపీ ఎమ్మెల్యే ఆకారపు సుదర్శన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి గాంధీనగర్ వద్ద గల నాలుగున్నర ఎకరాల స్థలాన్ని ఈద్గా కోసం



కేటాయించారు.అందులో ఈద్గా నిర్మాణం అనంతరం పండుగల సమాజ్ లు ఇక్కడనే ముస్లిం సోదరులు చేస్తున్నారు. ఈద్గా ఇక్కడికి తరలిరావడంతో పాత ఈద్గాలో షాదీఖాన నిర్మించాలని పెద్దలు భావించారు. అందుకనుగుణంగా ఎమ్మెల్యే సుదర్శన్ హయాంలో నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాగా ఆనాడు నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. అనంతరం వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ హయాంలో కొంత ప్రయత్నం జరిగింది. తర్వాత వచ్చిన ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పీరియడ్‌లో ముస్లిం కులస్తుల వివాహాది శుభకార్యాల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి షాదీఖాన నిర్మాణంతో పాటు మసీద్ కూడా ఇందులోనే నిర్మించారు. వివాహ శుభకార్యాలతో పాటు నమాజ్ లకు అనుగుణంగా దీనిని నిర్మించారు.కాగా రానురాను వసతుల కొరతతో ముస్లింలు పలు ఇబ్బందులు పడేవారు.ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే దామోదర్‌రెడ్డి, ఎంపీలు జైపాల్ రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి , ఎమ్మెల్సీ పీర్ షబ్బీర్ అలీలు తమ పరిధిలో షాదీఖానా అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేశారు. అయినప్పటికీ ఈ నిధులతో షాదీఖానకు ఇరువైపులా రెండు రేకుల షెడ్లు వేశారే తప్ప పెద్దగా విస్తరింపబడలేదు.అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డి గెలిచిన నేపథ్యంలో ఆయన షాదీఖానను సందర్శించారు. ఎంతో విశాలమైన స్థలంలో షాదీఖాన నిర్మాణం సరిగ్గా జరగలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విలువైన స్థలంలో ఉర్దూ గ్రంథాలయాన్ని నిర్మిస్తే బాగుంటుందని షాదీఖాన కోసం వేరొక చోట స్థలాన్ని చూసి భారీగా ఫంక్షన్‌హాల్ నిర్మించాలని ఆనాడు మంత్రి భావించారు. అందుకుగాను ఆయన మత పెద్దలతో సమాలోచన జరిపారు.ఇదే సందర్భంగా కొందరు మాత్రం ఇక్కడ సమాధులు ఉన్నాయని షాదీఖాన మరో చోట నిర్మించాలని సూచించారు. కాగా బీఆర్ఎస్‌లో ఉండే ఇద్దరూ మాత్రం ఇదే స్థలంలో షాదీఖాన నిర్మించాలని జగదీశ్‌రెడ్డి వద్ద పదే పదే ప్రస్తావించే వారు.ఇద్దరి అనాలోచిత అభిప్రాయాలతో చివరిక "మెజార్టీ సభ్యులను కాదని ఆ ఇద్దరి మాటే ఫైనలైంది..షాదీఖాన నిర్మాణం కోసం ఆనాడు జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసి రూ.ండు కోట్లను కూడా మంజూరు చేశారు.ఈ నేపథ్యంలో పనులు కూడా ముమ్మరంగా సాగాయి. కాగా ఇక్కడే రెండు నెలల ముందు హైదరాబాద్‌లో ఉండే స్థల యజమాని సయ్యద్ అబ్దుల్ సత్తార్ వారసులు సయ్యద్‌ఖాజా మొయినుద్దీన్, అబ్బాస్‌లు సూర్యాపేటకు వచ్చి మా స్థలంలో నిర్మణాలను నిలిపివేయాలని లేనిపక్షంలో కోర్టుకు వెల్లుతామని మీడియా సమావేశంలో వెల్లడించారు.భూహక్కుదారుల వారసులు ఎలక్షన్‌కు ముందే సూర్యాపేటకు వచ్చిఈ స్థలం మాదనడం ట్విస్ట్‌గా మారింది.ఇంతటితో ఆగకుండా వారు షాదీఖాన నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులకు తమ వద్ద ఉన్న ఆధారాలతో వినతిపత్రాలు ఇచ్చారు. అయినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగాయి. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఇటీవలే నిర్మాణ పనులు నిలిపివేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు నిర్మాణాలు చేపట్టరాదని కలెక్టర్ ఆర్అండ్‌బీ అధికారులకు పంపిన ఉత్తర్వులో పేర్కొంది.దీంతో ఆ స్థల వారసులు అక్కడి పహరీపై కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రాయించారు.దీంతో షాదీఖాన పనులకు బ్రేక్ పడ్డట్టైంది.దీంతో ముస్లిములకు షాదీఖాన కలగానే మిగిలిపోతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



ప్రజాపాలన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ప్రజాపాలన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతుకె జెండగే సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజును దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్న ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పట్టణకేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటుచేయాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఆధార్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, గుర్రం పాండురంగం, గోశిక వినయ్, ఎమ్‌డి.వసీమ్, పోలోజు శ్రీనివాస్‌చారి, ఎరుకల సాయికుమార్, చాంద్‌పాషా, చింతల మహేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



16న భువనగిరి వక్ఫ్ భూముల పరిరక్షణపై చర్చాగోష్టి

- ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్

నవతెలంగాణ-భువనగిరి

వక్ఫ్ భూముల పరిరక్షణకై ఈనెల 16న స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించే వక్ఫ్ భూముల పరిరక్షణకై చర్చ గోష్టి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ తెలిపారు.మంగళవారం సుందరయ్య భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి హాజరైన ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ జిల్లాలో అనేకచోట్ల వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూముల పరిరక్షణకై ఈనెల 16న మైనారిటీ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలతో చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీలు తమ హక్కుల సాధన కోసం నిరంతరం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు అభివృద్ధి భద్రత సెక్యులరిజం నినాదాలతో ఆవాజ్ పనిచేస్తుందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనారిటీ వ్యతిరేక మతతత్వవాద వైఖరిని ఆవాజ్ నిరంతరం ఖండిస్తుందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆవాజ్ నిరంతరం జాతి మత విద్వేషాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి లతీఫ్ ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి పాషా ఎండి యూసుఫ్, ఎండి ఇమామ్ పాషా, ఎండి ఉమర్, ఎండి ముక్తార్ హుస్సేన్, ఎండి ఆఫాన్ అబ్దుల్ హైదర్ పాల్గొన్నారు.



వృద్ధురాలిని గృహ నిర్బంధం చేసిన డ్రెయినేజి గుంత

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలోని అంగడిపేట రోడ్డులో ఉన్న ఓ వృద్ధురాలు డ్రెయినేజి గుంత కారణంగా మూడు నెలలుగా గృహ నిర్బంధంలో ఉండాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే స్థానిక మున్సిపల్ కేంద్రంలోని తిరందాసు లక్ష్మమ్మ తన ఇంటి ముందు మూడు నెలల క్రితం రెండు గజాల లోతు డ్రైనేజీ గుంత ఏర్పాటు చేశారు. ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇంటి నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఆ వృద్ధురాలికి ఒక కుమా రుడు వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డాడు. దీంతో ఆమె రోజువారి నిత్యవసరులకు బయటికి వెళ్లాలంటే ఇంటి ముందు ఉన్న డ్రైనేజ్ గుంట వల్ల ఆమె బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల విస్తరణ, రోడ్డు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణం కోసం 30 కోట్ల నిధులు విడుదల చేసింది. గుత్తేదారుడి అలసత్వంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. దుకాణాల షాపుల ముందు డ్రైనేజ్ గుంతలు తొవ్వడంతో వినియోదారులు తమ షాపులోకి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుపై వచ్చే వాహనాలతో దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నామని, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టాలని, వచ్చే దుమ్మునుండి తమని కాపాడాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.



ప్రజా పాలన దరఖాస్తులకు ఆధార్ నెంబర్ ఉంటే సరిపోతుంది

- అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

నవతెలంగాణ-అడ్డగూడూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ నెంబర్ ఉంటే సరిపోతుందని , ఆధార్ అప్డేట్ , ఈ కేవైసీ అవసరంలేదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలనా కార్యక్రమాన్ని సందర్శించి కౌంటర్లు , దరఖాస్తులను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదును అందజేయాలని సూచించారు. ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తులు జిరాక్స్ సెంటర్లో, మీ సేవ కేంద్రాల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వలేకపోయినా వారికి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ద్వారా స్వీకరించా లన్నారు.అదేవిధంగా మోత్కూరు మండలం సదర్శాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి , సిపిఓ మాంగె నాయక్, ఎంపీటీసీ పెండ్యాల భారతమ్మ పాండు , పంచాయతీ కార్యదర్శి కృష్ణ , మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ , అధికారులు, ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పూల పెళ్లి సోమిరెడ్డి, గూడెపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డ్‌కు తెల్లకాగితంపై రాసిస్తే సరిపోతుంది

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నూతనంగా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకునే లబ్ధిదారులు దరఖాస్తును తెల్ల కాగిత పై రాసిచ్చిన సరిపోతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వార్డ్ నెంబర్ 19 లోని కమ్యూనిటీ హాల్, వార్డ్ నెంబర్ 20 లోని పెద్ద బండ సెంట్రల్, వార్డ్ నెంబర్ 21 డైట్ స్కూల్లో, వార్డ్ నెంబర్ 22 అంబేద్కర్ భవన్ శాంతినగర్, వార్డ్ నెంబర్ 23 హైదర్ ఖాన్ కూడా, వార్డ్ నెంబర్ 24 మన్యం చేలక లోని కమ్యూనిటీ హాళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొత్త రేషన్ కార్డు గూర్చి ప్రభుత్వం వద్ద నుంచి ఎటువంటి ఫార్మేట్ రాలేదని, వాట్సఅప్ లలో వచ్చే ఫార్మేట్ ను ప్రజలు ఎవరు నమ్మొద్దని స్పష్టం చేశారు. ఎటువంటి జిరాక్స్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు ఫారాలను తీసుకోవద్దని పేర్కొన్నారు. అందు బాటులో కావలసినన్ని దరఖాస్తులను ఉంచామని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగు తుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీకేంద్రానికి రూ.50 వేలు వితరణ

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని నర్సాపురం ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య కుమారులు అజయ్ నీలిమ 50 వేల రూపాయలను వితరణగా మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణరెడ్డి, రవీందర్, వీరయ్య, అంగన్వాడీ టీచర్ లలిత,సోమేశ్వర్‌రావు,నాగేశ్వర్‌రావు, కర్నాకర్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నూతన సంవత్సరం సందర్భంగా క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పెంచికలదిన్నకు చెందిన బొల్లేపల్లి వెంకమ్మ , కూతురు దుర్గలు వారి భర్తలు చనిపోవడంతో కూతురు ఇద్దరు మనవరాలు తో సొంత ఇల్లు లేక జీవనం సాగిస్తున్న పేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు కిరాణా సరుకులు, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్, అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య, కంది బండ హరిప్రసాద్, కొప్పు రామకృష్ణ, యారవ సురేష్ పాల్గొన్నారు.



ప్రజా పాలనలో ప్రతి దరఖాస్తునూ స్వీకరించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజా పాలన కార్యక్రమంలో పేద ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం ఇచ్చేటటువంటి ప్రతి దరఖాస్తును అధికారులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండా, చిన్న అడిచర్లపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఇచ్చేటటువంటి దరఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుల కార్యక్రమంలో వృద్ధులకు, వికలాంగులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించాలని వివిధ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చేటువంటి ఫిర్యాదులను తీసుకొని రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో అధికారులు ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తాసిల్దార్ దివ్య రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎం పి ఓ నీలిమ, ఏఈఓ మలయాద్రి, ఈసి రాజు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఇస్లావత్ రాకేష్ నాయక్, గడ్డం శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, కార్యదర్శులు సరస్వతి, కిరణ్, జహేందర్, ఏపీఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్‌చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజలకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్ మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి పంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ప్రజలందరూ, వ్యాపారులు, రైతులు సుఖ సంతోషాలతో ,ఆయురా రోగ్యాలతో ఆర్థికంగా, హార్థికంగా ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాలలో పథకాల అమలలో భాగంగా నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.

మంగళవార కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనపై దృష్టి సారించి, యూనిట్లను నేల కొల్పేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్స్, సిసి రోడ్స్, బిటి రోడ్స్, రైతు వేదికలు, స్మశాన వాటికలు, హెల్త్ సబ్ సెంటర్లు, మన ఊరు మన బడి, ఎంపీ ల్యాండ్ నిధులతో జరిగే వివిధ అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో లేబర్ మొబిలైజేషన్, లేబర్ బడ్జెట్, పెన్షన్లు, ట్రైనింగ్, హెల్త్, పిడబ్ల్యుడి సెంటర్లు, ఆర్థిక సహాయ%శీ% యునిట్ల పంపిణీ, బ్యాంకు లింకేజీ, ఈజీఎస్, సెర్పు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ కాలిందిని, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ. తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్‌లోని సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ పదేండ్లుగా సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.సుమారు 200 పైగా స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీరామ పూజిత అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

శ్రీరామ జన్మభూమి అయోధ్యలో వేదమంత్రాల మధ్య పూజలు అందుకున్న శ్రీరాముడి అక్షింతలు ప్రజలందరికీ పంపిణీ చేపట్టామని అయోధ్య రామతీర్థ ట్రస్ట్ సభ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ శేఖర్ అన్నారు.నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో మంగళవారం శ్రీరాముడి అక్షంతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, సపావత్ రాము, వనిత క్లబ్ జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, గరినే సతీష్, గెల్లి మహాలక్ష్మి, మాశెట్టి విశాలాక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మోత్కూర్ మండలం సధార్షపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పర్రెపాటి యుగంధర్ (న్యాయవాది) నానమ్మ పర్రెపాటి కొండ ॅమ్మ మృతి పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బీసు శ్రీకాంత్‌గౌడ్, రాంపల్లి సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్, కల్యాణ్, రఫీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇనుపాముల యువతికి డాక్టరేట్

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన నంద శ్రీదేవి ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఇనుపాముల గ్రామానికి చెందిన నంద బాలయ్య తీరజమ్మ ఏడో సంతానం శ్రీదేవి ఎంబీఏ పూర్తి చేసింది. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఆర్ సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మహిళలు పురోగతిలో ఎదుర్కొంటున్న అడ్డంకులు' అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ అధికారులకు అందజేశారు. పరిశోధనలో భాగంగా దుబాయ్ లో జరిగిన సదస్సులో శ్రీదేవి తన ఉపన్యాసంతో అక్కడి ప్రజల మెప్పు పొందారు. శ్రీదేవి ప్రస్తుతం హైదరాబాదులోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నారు. శ్రీదేవిని ఇనుపాముల ఎంపిటిసి సభ్యులు బొజ్జ సుందర్, గ్రామస్తులు పలువు రాజకీయ నాయకులు అభినందించారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

నవతెలంగాణ-కట్టంగూరు

మండలంలో మంగళవారం బొల్లేపల్లి, మునుకుంట్ల, పరడ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీవో పోరెల్ల సునీత, ఎమ్మార్వో డి స్వప్న, ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి ఎంపిటిసి మాద యాదగిరి, వల్లపు నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మేడ రేణుక, గడుసు అనిత సుధీర్ రెడ్డి, పుట్ట సృజన వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరబోయిన నర్సింహ్మా పెద్ది యాదగిరి, ఎర్ర వెంకన్న, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి, కమ్మగూడ, వెంకేపల్లి, ఎరగండ్లపల్లి గ్రామాలలో అధికారులు లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఆర్ఐ బషీర్, ఏపీయం సంకు హరి, ఏపీవో జి. వెంకటేశం, ఏవో హేమలత, ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, సర్పంచులు పాక నగేష్ యాదవ్, మాడెం శాంతమ్మ వెంకటయ్య, నిర్మల లుర్దయ్య శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, పండ్లతోటలపై రైతులు దృష్టి సారించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరి, పత్తి పంటల తో పాటు కూరగాయలు,పండ్ల తోటల పై రైతులు దృష్టి సారించాలని,సంప్రదాయ పంటల సాగు తో పాటు దీర్ఘ కాలం లో రైతు కు స్థిరత్వం, లాభ దాయకత చేకూర్చి,వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ లో విలువ జోడించె విధంగా వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.విభిన్న పంటలను ప్రోత్సహించాలని నాబార్డ్ ,రైతు ఉత్పత్తి సంఘాల తో పంటల మార్కెటింగ్,ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన కు వ్యవసాయ,ఉద్యాన,నాబార్డ్,అనుబంధ శాఖల అధికారులతో చర్చించి తగు ప్రణాలికలు రూపొందించాలని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ,ఉద్యాన అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ%శీ% లాభసాటిగా ఉంటుందని రైతులకు ఉపాధితో పాటు లాభాలు గడించేలా వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. నూతన పద్ధతులను పాటిస్తూ ఖర్చులను తగ్గించి రైతుల రాబడి పెంచే పంటలను ముఖ్యంగా వరి, పత్తి, బత్తాయి, మిర్చి, టమాట, బెండ, ఆకుకూరలు, స్వీట్ ఆరెంజ్, డ్రాగన్ ఫ్రూట్స్, ఆయిల్ ఫామ్, మొదలగు పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయంతో పాటు ఇతర పంటల సాగుకు అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. అదేవిధంగా మార్కెట్ కు తగ్గట్టుగా పంటలను విస్తరించాలని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో ఏ పంట వేస్తే మంచి పంట వస్తుందో ఆ ప్రాంతంలో ఆయా పంటలు వేసే లా అధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఫర్టిలైజర్స్ తగ్గించి కంపోస్ట్ ఎరువులను వాడేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సెరికల్చర్, ఫిషరీస్, మొదలగు శాఖలు చేస్తున్న పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో అధికారులు జిల్లాలో సాగుతున్న పంటలు వివరాలను కలెక్టర్ కు వివరించారు.తొలుత ఇంచార్జి కలెక్టర్ ఎస్ఎల్బిసి బత్తాయి మార్కెట్ సందర్శించారు.బత్తాయి సాగు రైతుల తో చర్చించి రైతులకు ప్రోత్సాహం కల్పించేలా జిల్లా నుండి ఆంధ్ర,మద్రాస్ కు రవాణా సౌకర్యం ఉన్నందున బత్తాయి మార్కెట్ ఉన్న స్థలం లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ బత్తాయి సాగు సంబందించి నెల కొల్పు దిశగా వ్యవసాయ,ఉద్యాన,మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి. శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ జెడి. సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, మత్స్య శాఖ అధికారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



7 నుండి 15వ వరకు ఎంజీయూకు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలలకు ఈనెల ఏడవ తారీకు నుండి 15వ తారీకు వరకు సంక్రాంతి సెలవులు ప్రకటిస్తున్నట్లు రిజిస్టర్ ఆచార్య అలువాల రవి మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. ఈనెల 16వ తారీఖున తిరిగి తరగతులు పున ప్రారంభమవుతాయని, పండుగ రోజులు మినహా విశ్వవిద్యాలయంలోని అన్ని కార్యాలయాలు యధావిధిగా విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు.



టీఎస్ పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉపాధ్యాయుల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం టీఎస్ పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని మండల శాఖ అధ్యక్షులు కే.మున్నానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ పాఠశాల నందు స్థానిక కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు సమ క్షంలో టీఎస్ పీఆర్‌టీయు 2024 నూతన సంవత్సర కాలమని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జి.లక్ష్మి నర్సయ్య, సిరాజుల్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల రావు, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్ కుమార్, బాలజీ, జనార్ధన్, పర్వీనా, మాధవి, తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు పెద్దఎత్తున దరఖాస్తులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో మంగళవారం 7వ,8వ వార్డులో ఏర్పాటుచేసిన సెంటర్‌లో ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. రెండు వార్డులు కలిపి 4వ రోజు 664 దరఖాస్తులు వచ్చాయి.అనంతరం మాట్లాడుతూ.. ఆర్థికంగా.. సామాజికంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళ, రైతు వర్గాలకు చేయూతనిచ్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేపడుతుందని ఈ పథకాలన్నీ ప్రజలకు చేరేవేసేందుకు,న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెల్ల రేషన్ కార్డులతోపాటు ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి పథకానికి అధిక మొత్తంలో దరఖాస్తు చేసుకుంటుండడం గమనార్హం.అంతకు ముందు ప్రజాపాలన కార్యక్రమాన్ని నందికొండ ఇంచార్జ్ కమిస్నర్ వీరారెడ్డి తో కలిసి 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరా గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల కొండలు, నిమ్మల కొండయ్య, జంగయ్య, వేణు మరియ వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులున్నారు.

స్వాతిది హత్యే.. పోలీసులు

నవతెలంగాణ-త్రిపురారం

డిసెంబర్ 28 న బాబుసాయిపేట గ్రామంలో కొండ మీద సైదులు కుమార్తె స్వాతి చనిపోవడంతో పోలీసులు సైదులు పిర్యాదుతో మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి తర్వాత విచారణ చేయగా ఆమె నీ నిడమ నూరు మండలం ఇండ్ల కోటయ్య గూడెంకు చెందిన దొరేపల్లి శ్రీ రాములు ఉద్దేశ పూర్వకంగానే హత్య చేసి ఏమి తెలియనట్లు ఆమె సెల్ ఫోన్ తీసుకొని అక్కడి నుండి పరారు అయ్యాడని తెలిపారు.

మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తెలిపిన వివరాల ప్రకారం..

బాబుసాయిపేటకు చెందిన స్వాతికి ఇండ్లకూడా చెందిన నారాయణ అనే వ్యక్తితో గత ఆరు సంవత్సరాల కిందట వివాహం చేయగా స్వాతికి అదే గ్రామానికి చెందిన దోరేపల్లి శ్రీరాములు పరిచయం ఏర్పడి అక్రమ సంబంధానికి దారితీసింది విషయం తెలుసుకున్న స్వాతిభర్త నారాయణ స్వాతిని కాపురానికి తీసుకెళ్లకుండా ఉండడంతో స్వాతి తల్లిగారి ఇంటి వద్ద నివాసం ఉంటూ జీవిస్తున్నారు శ్రీరాములు 28 అర్ధరాత్రి గ్రామానికి వచ్చి వారితో మాట్లాడుతూ అప్పటికే స్వాతి తన వివాహం చేసుకోవాల్సిందిగా శ్రీరాములు కోరడంతో శ్రీరాములు కూడా వివాహం జరిగి ఒక కుమారుడు ఉన్నప్పటికీ ఆ విషయాన్ని స్వాతి దగ్గర దాచి స్వాతిని అంతమొందించడానికి స్వాతితో మాట్లాడటానికి ఇంటికి వచ్చి ఆమెకు ఊపిరాడకుండా చేసి చంపివేసి ఏమీ తెలియనట్లు మంచం మీద పడుకోబెట్టి వెళ్ళాడు తెల్లారి స్వాతి కుటుంబ సభ్యులు చూసేసరికి ఆమె మృతి చెందడంతో ఆమె తండ్రి సైదులు ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. అనుమానం వచ్చి మృతదేహాన్ని నిశితంగా పరిశీలించగా ముఖంపై గోరుగాట్లు ఉండడంతో దర్యాప్తు చేయడంతో అసలు విషయం బయటకు వచ్చింది. నిందితులైన శ్రీరాములు పోలీసులు పట్టుకొని విచారణ చేయగా నేరాన్ని అంగీకరించినట్లు డీఎస్పి వెంకటగిరి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ త్రిపురారం ఎస్ఐ వీరశేఖర్ సిబ్బంది చాలా కష్టపడి కేసును చేదించడంతో వీరిని జిల్లా ఎస్పీ చందనా దీప్తి కూడా అభినందించారని తెలిపారు. నిందితుడు శ్రీరాములు నుండి రెండు సెల్ ఫోన్లు ఒక పల్సర్ బైకు స్వాధీనం చేసుకొని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, విద్యాభివృద్ధికి దాతలుగా వ్యవహరించడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ పేర్కొన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల వెంకటాద్రిపాలెం నందు పనిచేయుచున్న కోనకంచి వెంకటేశ్వర్లు 25 వేల రూపాయల సొంత ఖర్చుతో ఇంగ్లీష్ డిక్షనరీలు మధ్యాహ్న భోజన ప్లేట్లు మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో సులభమైన బోధన చేయుటకు ఆంగ్ల కఠిన పదాలు తెలుసుకొనుటకు ఉపయోగపడే ఇంగ్లీష్ డిక్షనరీలు, మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ప్లేట్లు పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అందించడం అభినందనీయమని పని చేయుచున్న పాఠశాలలో దాతృత్వం ప్రదర్శించి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి వంగూరు వీరయ్య ,మండల నోడల్ అధికారి మంగ్యానాయక్, గ్రామ సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యపాల్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రామకృష్ణ, కొనకంచి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు